The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

(వారమునకు రెండుసార్లు) ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THURSDAY 26-10-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ కార్తిక శు॥ ౭ గురువారము ౨౭-౧ ౧౩౪౩ ఫ { సంచిక ౮౭

నిజాంరాష్ట్రాంధ్ర రైతుల ప్రస్తుతదుర్భరపరిస్థితి.

(అయితరాజు, జిడికంటి రామారావుగారు)

నిజాంరాష్ట్రాంధ్రదేశ రైతుల ప్రస్తుతవ్యావసాయిక కృషిఫలితపు దుర్భరపరిస్థితులను గురించి గతవత్సరమొక వ్యాసమును వ్రాసియుంటిని. కాని యీసంవత్సరముగూడా గడచినవరకు ముక్కంటె భయానకతర విపరీత పరిస్థితి సంఘటించినందున వ్యావసాయికుల దుస్థితులను ఔదార్యయుతమగు మన ప్రభుత్వమువారి సమక్షమున విన్నవించుకొనుటకు హెచ్చరించక యుపేక్షించ మనసొప్పదయ్యెను. క్రమముగా నాలుగైదు వత్సరములనుండి ధాన్యాదుల ధరలు తగ్గుచుండుటచే రైతులకు నేమియు లాభము లేకపోవుటయు వర్షాభావమో వర్షాధిక్యమో బాధించుచుండుటయు గాక ముఖ్యముగా పండినగింజలకు వస్తువులకు ధరలులేక ప్రతిదానికి మందగించుచు ఇప్పటికిపూర్తిగా ధరచాలకపోవుచున్నట్లు తోచి రైతు జనములకు తీరని విచారమును గల్పించుచున్నది.

ఇప్పటి నెలలలో నగరపల్లెలయందు గనపడు తెలిసినగాండ్లకు దినకూలివాండ్రను బాధించి సంపాదించుకొను బిచ్చగాండ్రకును మాచిమేలిమైన బంగారము వంటికాలముగా గనపడుచున్నది. కాని కష్టించి వ్యవసాయకృషితో జీవించు రైతుసంఘమునకది ఘోరవిపత్కాలము దాపురించినట్లుగా తోచుచున్నది.

ప్రపంచమునందలి ఎల్లరాష్ట్రములును ఎక్కువభాగము భూసేద్యరూపకమైన కర్షకులచేనిండి వారిచ్చెడు భూమిశిస్తును ప్రధానాధారముగాగొని రాజ్యములు సామ్రాజ్యములు నడుపబడుచున్నవి. వ్యావసాయికాభివృద్ధివలననే వాణిజ్యము, కార్మికవృత్తులు సాగగల్గుచున్నవి. కావున రాష్ట్రములకు రైతులు వెన్నెముకవంటివారు. రైతులు సుభిక్షముగా నుండిననేగాని దేశము సుభిక్షముగా నున్నదని చెప్పుటకు వలనుపడదు. భారతభూమి విశేషభాగము వ్యవసాయము, వానిపంటలకు ప్రసిద్ధిజెందియున్నది. అందున నిజాంరాష్ట్రము సంపూర్తిగా వ్యవసాయవృత్తిచే ముఖ్యభాగములు జీవించుచు వ్యావసాయికులచే నిండియున్నది. ఇచ్చట యితర వాణిజ్య కార్మిక విజృంభణములేదు. కేవల వ్యావసాయికుల కష్టార్జిత వితరణము రాజ్యమునకు ఉత్తమోత్తమస్థితి గలుగుచున్నదిగాని వేరు గాదని యందరికిని విశదమే. ఆట్టిస్థితిలో మన రైతుల ప్రస్తుత దుర్భరపరిస్థితులు రాష్ట్రాభివృద్ధికవరోధ కారణములగుచున్న విషయములను ప్రభుత్వమువారును ప్రజాహితవర్గమును యాలోచించి విమర్శించి సరిచేయ ప్రయత్నించ బూనకున్నచో వికటించి మరియొక సంవత్సరము గడచినచో రైతులయార్థిక సంపత్తు సర్వనాశనమై వారి విర్యాలులేకపోవుటయు భూములు వదలుటయు తటస్థించును. దానంజేసి సంక్షోభకాలములగు దీనాపదలకు ప్రభుత్వాదాయము కొరతపడుటయు ప్రభుత్వమునకు మనక్షోభ కారణమగును.

ముఖ్యముగా మన నిజాంరాష్ట్రాంధ్ర ప్రదేశమునందు బండించబడు పంటసామగ్రికల ౬ సంవత్సరముల ధరవరలను గమనించుడు.

జినుసు	ప్రతిపుట్టి కొలతకు	ధర రూపాయలు ఫస్లి ౧౩౩౭	౧౩౩౮ ఫ	౧౩౩౯ ఫ	౧౩౪౦ ఫ	౧౩౪౧ ఫ	౧౩౪౨
వడ్లు	ప్రతిపుట్టి	౬౪	౫౩	౬౦	౪౦	౪౦	౩౮
జొన్నలు	"	౭౫	౮౦	౬౦	౫౩	౫౦	౩౨
పెసలు	"	౧౧౫	౧౦౫	౧౦౫	౯౦	౬౩	౪౪
కందులు	"	౧౧౬	౮౬	౯౪	౬౫	౫౫	౪౫
ఆముదాలు	"	౧౪౦	౧౩౦	౧౨౪	౮౯	౮౫	౫౦
ప్రత్తి	"	౫౫	౫౧	౪౮	౪౦	౩౨	౨౮
సజ్జ	"	౬౨	౪౦	౬౫	౬౦	౪౫	౩౦
గోధుమలు	"				౧౨౦	౧౦౦	౮౦

ఈపైనసూచించిన పంటసామగ్రికల ధరలు ఏటేట ఎట్లుతగ్గిపోయినది చూడవచ్చును. ఇట్లుగా ధరలు తగ్గినను వ్యవసాయసంబంధమైన రైతుల వ్యయములు ఇందుమించు మామూలుగా నిలచియున్నవేగాని వీనితోబాటు అవిగూడ తగ్గి రైతున కుపయోగకరములుగా మారలేదు. యిందువలన సాధారణముగా రైతుతనభూమిని దున్ని కొనుటలో ఎంతవ్యయము నొందునో ఈక్రిందనుదహరించిన వ్యయవిధాన సంగ్రహమును పరికింపగలరు.

ప్రతిరైతు మెట్టభూమి నాగలికొక్కటికి సామాన్యముగా పదియకరములకు మించియు మాగణిభూమిని మామూలువెల్ల క్రింద రెండుయకరములను జాస్తిగా ప్రత్యేకముగా నున్నజాబాను గావున సవిస్తరముగా వ్యయవిధానము క్రింద పొందుపరచ బడియున్నది గ్రహించెదరుగాక.

మెట్టు పది యకరములకు

౧	పెంటకు	ప్రతి యకరం ౧౦ బండ్లు పట్టును బండి ౧కి రు ౦॥౦ వెల చొప్పున	౧౧౧ బండ్లకు	రు ౭౫-౧౦ లు
౨	పెంటపాలను త్రోలుటకు	ప్రతిబండి కిరాయి రు ౦౹౦ చొప్పున		రు ౨౫ లు
౩	దున్నుమనిషికి జీతం	ప్రతినెలకు ౬ రూప్యముల చొప్పున నెలలకు		రు ౫౦
౪	విడ్డకిరాయి	జతకు వెల రు ౨౦౦ల చొప్పున ౧౨ కొళ్లు (సంవత్సరం) దున్నవానికి వడ్డితో	ప్రసాలు	రు ౨౫
౫	ఎడ్లమేత	టీటిపుల్లరి జతకురాబడు చొప్పున వగైరాను దాని దాణా పిండి దున్నగువానిక్రింద తీసివేయుగా	ప్రసాలకు	రు ౧౬-౮౩
౬	చిల్లర కూలీలు	దెనకు యిప్పకాపుపుపిట్టకొటకి చేల కంపహాకుడు పైసాలు దున్నగువానికి	౯ ౹ మనములు	రు ౨౦
౭	విత్తనాలు	"		రు ౫
౮	నూరిపిడి ఖర్చులు	"	"	రు ౪
౯	పంటమాల ప్రోగుచేయుటకు		"	రు ౧౦
౧౦	[illegible] యినుము యాగట్టుసామానుకు	"	"	రు ౫

[illegible]

భారతీయాయుర్వేద ప్రసవతంత్రము

ఋతుమతి

[illegible]

పల్లెటూరి ప్రజల నివేదనము

సాల్‌గిరా జులూసు

(స్వంత విలేఖరి)

[illegible]

బాలభారతి పత్రిక

[illegible]

(స్వంత విలేఖరి)

[illegible]

గోకనేపల్లి

(స్వంత విలేఖరి)

ఆంధ్రదైవ గ్రంథాలయము

[illegible]

బీదలకు అన్నదానము

(విలేఖరి)

[illegible]

వరికె, జొన్న కూడ చెడుట

[illegible]

(స్వంత విలేఖరి)

[illegible]

క్రింది ఉద్యోగులొకటి; కొందరు రైతులొకటి

(విలేఖరి)

[illegible]

అతివర్షములవల్ల నష్టము

[illegible]

ప్లేగు భీతావహము

[illegible]

(స్వంత విలేఖరి)

[illegible]

అంబారుపేట పరిస్థితులు

[illegible]

ప్లేగు గడబిడ

వివిధ వార్తలు

(స్వంత విలేఖరి)

[illegible]

మదరాసు టీచర్లవద్ద కాన్ఫిడెన్సు

(స్వంత విలేఖరి)

[illegible]


[illegible] అమ్మకము తగ్గింపు ధరలు

[illegible]

పుస్తకముల వివరము

[illegible]

భగవాన్‌లాల్ నారాయణ్ జీ అత్తరువ్యాపారము
మక్కికమాన్ హైదరాబాదు
మావద్ద అన్నిరకముల శ్రేష్ఠమైన అత్తరులు తైలములు అగరుబత్తీలు, కుంకుమపూవు వాసనపప్పులు వగైరా ఎల్లప్పుడు అమ్మబడును



విత్తనములు

వర్ష చలికాలముల కొరకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును తొందరగా ఆర్డరులు పంపుడు తోటపనులను విషయమున సలహా ఉచితముగా యివ్వబడును

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు.
మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసరు సర్కారిఆలీ
ది పాయనీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౧, రెసిడెన్సిరోడ్డు హైదరాబాదు

కడపటి వార్తలు.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ కార్తీక శు॥
గురువారము

దుర్భిక్ష పరంపర

[illegible] వచ్చిన [illegible] మూర్ఛ [illegible] లేదు. [illegible] అత్యవసర [illegible] ములను [illegible] ఒకరివెంట నొకరిని [illegible] వచ్చినవారు [illegible] మాటను [illegible]. [illegible] భారము [illegible] బెంగాలు [illegible] అయినదో లేదో, [illegible] జనర్ భా [illegible] [illegible] గారు [illegible] వ్రాసిరి.

[illegible] పటేలుగారు [illegible] [illegible] తర్వాత [illegible] [illegible] విమానము [illegible] [illegible]

[illegible] పటేలుగారి [illegible] పరిపాలకసంఘ [illegible]

[illegible]

పటేలుగారు మొదట చట్టసభలద్వారా భారతదేశ స్వాతంత్ర్యము [illegible] పాలించుచు [illegible] శాసనసభలు (పబలయత్నిమానముల్లైన) [illegible]

ఆధారపడవలయునంటచే వాటిలో చేరి ప్రజా సేవ యొనరుట సాధ్యమైనపనియని పటేలుగారి యభిప్రాయము కాబట్టి వారిశాసన సభావభ్యజీవిత చరిత్ర [illegible] మొదట బొంబాయి శాసనసభయందు సభ్యులుగా ఎన్నుకొనబడి జనాసామాన్యములో [illegible] వ్యాపింప [illegible] ప్రారంభవిద్యావిషయ [illegible] శాసన [illegible] చేసిరి [illegible] ఈ [illegible] ప్రత్యక్షమైనదిగాదు పటేలుగారియం[illegible] వారు పురాతన భారత శాసన సభ [illegible] ఇంపీరియల్ లెజిస్లేటివుకౌన్సిలులో [illegible] సూచింపబడెను. భారతీయ స్వాతంత్ర్యము [illegible] నిర్మించిన కాలను [illegible] చర్చలో పలువురు సభ్యులు [illegible] యుండగా పటేలుగారు ఒకటె [illegible] సవరణలను దెచ్చినపుడు అ [illegible] చట్టములను [illegible] ఎట్టిదను శాసనము [illegible] శాసనసభాధ్యక్షు [illegible] రాజ్యసభనిధి [illegible] పటేలుగారికి అవకాశముండినచో వారి [illegible] బిల్లులు చట్టములు కావని భయ [illegible] సిపచ్చెను

[illegible] అనుకువచ్చి [illegible] పటేలుగారు, మోతీలాల్ నెహ్రూ [illegible] రంజనదాసుగార్ల [illegible] లెజిస్లేటివ్ అసెంబ్లీ [illegible] భారత శాసనసభకు [illegible] ఎన్నిక [illegible] పటేలుగారికి [illegible] పటేలు [illegible] భారత [illegible] అంతకాలము కూడ [illegible] పటేలుగారి [illegible] శాసనసభాధ్యక్ష [illegible] రాజాలను [illegible] [illegible] స్వరాజ్య [illegible] [illegible] శాసనసభ [illegible] [illegible] ప్రభుత్వము [illegible] [illegible] ప్రజాస్వా [illegible] పటేలుగారు [illegible] శాసనసభయొక్కయు [illegible] [illegible] [illegible] పటేలుగారియం [illegible] [illegible]

[illegible] బొంబాయిశాసనసభాధ్య [illegible] చేసెదనని ఎంతశక్తిచేసిన [illegible] రాజులను భవిష్యత్తులో [illegible] శాసనసభ [illegible] [illegible] [illegible] పటేలుగారు అధ్యక్షులు [illegible] భారతశాసనసభ ఒకతార్కిక [illegible]

[illegible] వలె [illegible] యుండెను. [illegible] దానికిపటేలుగారు [illegible] గౌరవము గల కార్యనిర్వ [illegible] ప్రభుత్వాధికారులు [illegible] తమ కార్యక్రమమును [illegible] పటేలుగారి [illegible] [illegible] పటేలుగారిని [illegible] [illegible] లెజిస్లేటివ్ అసెంబ్లీ [illegible] [illegible] ఇండియా [illegible] శాసనసభాధ్య [illegible] పటేలుగారు అది శాసనసభ [illegible] అచటజరుగు [illegible] భంగకర [illegible] ఈవిషయమై ప్రభుత్వాధికారులు [illegible] పటేలుగారు శాసనసభా [illegible] భారతీయుమండడు. [illegible] సేనా నాయకునితో [illegible] తమ [illegible] అసెంబ్లీని [illegible] గాంధి మహాత్ముడు [illegible] అసెంబ్లీ సభలో [illegible] భారతీయుల [illegible] విషయములలో [illegible] ప్రభుత్వము [illegible] విషయమై పటే [illegible] [illegible] శాసనసభా జీవితము [illegible] పటేలుగారు [illegible] అధ్యక్ష [illegible]

పటు [illegible] అధికారులు చేయుమన్న [illegible] [illegible] [illegible]

[illegible] శాసనసభల [illegible] [illegible] ఎంత [illegible] అధి [illegible]

యూ విశ్వవిద్యాలయముల [illegible] గూడ నిత్యాగ్రహ [illegible] కారాగార [illegible] వ్యాయామశాలలో [illegible] దేవ [illegible] ప్రజల [illegible] దేశము [illegible] స్వాతంత్ర్య ప్రతికూల ప్రచారము [illegible] సహించి [illegible] ఆరోగ్యము పూర్తిగా చేకూరినతర్వాత [illegible] అమెరికాలో వారు ఎడతెగని సంచారము చేసి యిచ్చిన ఉపన్యాసములను అమెరికావారు బహు గౌరవముతో ఆదరించియుండిరి. డాక్టరు జె. టి. సందర్లాండు గారి యొక్కయు సు[illegible] యొక్కయు వ్యాసములవలన [illegible] తెలియుచు యుండగలవు. [illegible] భారత స్వాతంత్ర్యమునకై ప్రార్థన చేయుచు [illegible] దేశభక్తిని [illegible] త్యాగము [illegible]

[illegible]

[illegible] లబ్ధము దేశస్వాతంత్ర్యమును సాధించుటలో [illegible] గలదు

అలాహాబాదు [illegible]

[illegible]

[illegible]

[illegible]

స్థానిక వార్తలు

మీర్ బక్ష్ తలజాయక్

ప్రజాసంతోషము

[illegible]

ప్రభువుగారి జన్మదినము

నల్లూరికి [illegible]

[illegible]

[illegible]

[illegible]

ఎలక్ట్రిక్ చార్జీల తగ్గింపు

పత్రికా విలేకరులకు [illegible]

[illegible]

నగరము పేరు	[illegible]		[illegible]
[illegible]			
[illegible]			౩
[illegible]			౩
[illegible]			
[illegible]			
[illegible]			
[illegible]			
[illegible]			

[illegible]

హైదరాబాదు బాయిల్లర్ల చట్టపుఅమలు

[illegible]

[illegible]

[illegible]

ఆంధ్రనిధికి విరాళములు

దోమకొండ

	రు
శ్రీయుత ఒడ్డులూరి సాంబయ్యగారు	౧
,, ఎన్. కిషన్‌రావుగారు	౨
,, కేశవరావుగారు	౧
,, మంగలి సోమయ్య గుప్తగారు	౧
,, రామకిషన్‌రావుగారు	౧
,, విఠల్‌రావుగారు	౧
,, కిషన్‌రావుగారు	౧
,, రాజా కామినేని వేంకటేశ్వరరావుగారు	౪
శ్రీమతి బుచ్చమ్మగారు	౧
శ్రీయుత రాజయ్య (అగ్రహారీకు)గారు	౧
మొ రు	౧౪

బీబీపేట

శ్రీయుత లక్ష్మారెడ్డిగారు	రు ౧-౦-౦
,, వేంకట నర్సారెడ్డిగారు	౧-౦-౦
,, రామారెడ్డిగారు	౧-౧-౦
తప్పల శివరాజయ్యగారు	-౬-౦
,, కటకం వెంకయ్యగారు	౧-౦-౦
,, దాసరి పుల్లయ్యగారు	౨-౦-౦
,, ఇల్లెందుల వేంకయ్యగారు	౧-౧-౦
,, బల్లి నల్లయ్యగారు	౦-౮-౦
,, మాసాయిపేట రామగౌడు ముస్తాజరు గారు	౧-౦-౦
,, జనాబు మహమ్మదుగౌసు సా|| మక్తేదారుగారు	౪-౦-౦
,, కస్తూరి రంగాచార్యులుగారు	౧-౦-౦
,, చందపట్ల పుండరీకాక్షుడుగారు	౧-౮-౦
,, జనగామ నరసింహులుగారు	౧-౦-౦
,, ఉప్పు భూమయ్యగారు	౦-౮-౦
,, దేవుశెట్టి మానుమయ్యగారు	౦-౮-౦
,, తోడుపునూరి జగ్గయ్యగారు	౦-౮-౦
,, ,, దుబ్బయ్యగారు	౦-౮-౦
,, శేక్ నర్సింలుగారు	౦-౮-౦
,, దవుతె బసమయ్యగారు	౦-౮-౦
మొ రు	౧౯-౦-౦

కామారెడ్డి

,, శ్రీరంగము గారు	౨-౦-౦
,, తిల్వపల్లె రామయ్యగుప్తగారు	౧-౦-౦
మొ రు	౩-౦-౦

అంబోరుపేట

,, రామారెడ్డిగారు	౩-౦-౦
,, రామచంద్రారెడ్డిగారు	౩-౦-౦
,, రంగారెడ్డిగారు	౧-౦-౦
,, హనుమంతరెడ్డి గాల్‌రెడ్డిగార్లు	౧-౦-౦
మొ రు:	౮-౦-౦
మొత్తము రు.	౪౪-౦-౦

పై మొత్తములను దాతలకు కృతజ్ఞతతో నందికొనుచున్నాము. దాతలలో మహమ్మదీయులో దయులుకూడ నుండుట ప్రశంసనీయము:

ఆంధ్రసంఘ కార్యదర్శులు. } సురవరము ప్రతాపరెడ్డి, బి ఏ బి ఎల్. మాడపాటి హనుమంతరావు

ప్రభువుగారికి సంతోషము

లాలాగూడ వైశ్యవర్ణ పాఠశాల ఉపాధ్యాయులు ౧౭-౧-౪౩ న శ్రీ నామము ఘనత ప్రభువుగారి జన్మదినోత్సవ సందర్భమున తమసంతోషమును భక్తి విశ్వాసములను తెల్పుచు తంతి నొకటి పంపిరి

వితంతూద్వాహములు

ఈ సాయంత్రం ఘం. ౬-౦ లకు సూచనముగా రాజా బన్సీలాలుగారిచే కట్టబడిన బన్సీలాల్ పేటలో శ్రీయుత శింగారపు దామోదరంగారి యింటిలో గుల్బర్గాజిల్లా షాబాదు పేట కాపురస్థులగు కీ|| శే|| నాగయ్యగారి ౨౫ సంవత్సరముల వయస్సుగల వేంకటనర్సమ్మ యనునామెకున్ను వికారాబాదు సమీపములో యుండే తెల్లిగావ కాపురస్థులగు అన్నపురెడ్డి హనుమయ్య కొమారుడగు మాణిక్యమునకు వివాహమై అయినదనుట వికత ధర్మికైన ౧౬ సంవత్సరములుగల వైశ్య యువతికిన్ని యతివనోహరముగా జరిగెను. ఇదివరకు జరిగిన వివాహములలో పాల్గొనకట్టి శికింద్రాబాదు హైద్రాబాదు వైశ్యప్రముఖులు ఈ వివాహములో పాల్గొని నూతన శోభనుకల్పించిరి. వివాహములో సుమారు ౨౦౦ వైశ్యులును ౧౦౦ వైశ్యేతరులును పాల్గొనిరి. వైశ్య వైశ్యేతర ప్రముఖులును రు ౫-౨/ కానుకలొసగిరి. వివాహనంతరము శ్రీయుత ఎస్. శ్యామారావుగారు అతి యుత్సాహముగా ౧౫ నిము షలసేపు ఉపన్యసించిరి. పౌరోహిత్యము శ్రీయుత బాజీ కృష్ణరావు బి ఎ బి ఎల్. వకీల్ గారు స్వీకరించి క్రమముగా జరపిరి. వైశ్యవైశ్యేతరులు ప్రత్యేకముగా విందారగించిరి. వధూవరులు దిక్కులేని వితంతువుల వివాహములకు సంఘమువారు ధనసహాయము మాత్రమేకాక యిష్టముగల స్త్రీ పురుషులు మా సంఘము సహాయమును కోరిన సర్వవిధముల సాహాయ్యము చేయగలము. కావున రోజుల లో యికను వివాహోద్వాహ విషయమును తెల్పగలరని నమ్ముచున్నాము.

ఇట్లు

౨౧-౧-౪౩ } సహాయ కార్యదర్శి
సికింద్రాబాద్ (దక్కను) } వైశ్యసేవాసంఘము

భారత శాసన సభాసింహ నిర్యాణము

ఇండియాకు శీఘ్ర స్వాతంత్ర్యసిద్ధి

అవసాన దశలో వి. జె. పటేలుగారి ప్రార్థన

శ్రీయుత వి. జె. పటేలుగారు ఆరోగ్యమును సంపాదించుకొని దేశమునకు సేవ చేయగలరను ఆశ భగ్నమైనది. వారు ఈ అక్టోబరు ౨౨ సాయంకాలము గుండె ఆగి పరమపదించినారు. వారు మరణించునప్పటికి ౬౨ సంవత్సరముల వయసు గలవారు.



పటేలుగారి అనారోగ్యము ౧౯౩౨ లో వారి కారాగారవాసములో ప్రారంభమైయుండెను. బాంతియులందరు ఒత్తిడిచేయగా తుదకు ప్రభుత్వమువారు శిక్షాకాలమునకు కొద్దిరోజులు పూర్వమే వారిని విడిచివేసిరి. అంతట పటేలుగారు ఆరోగ్యమును బాగుచేసుకొనుటకై యూరోపునకు వెళ్ళియుండిరి. అచట కొంత నెమ్మది గన్పించిన వెంటనే వారు తిరిగి ఇండియాకు స్వాతంత్ర్యసంపాదనకై అమెరికా మొదలగు దేశములలో ప్రచారము చేయసాగిరి. మరల వారికి జబ్బు ఎదురు వచ్చెను. అందువల్ల తిరిగి చికిత్సకు యూరోపునకు రావలసివచ్చెను. అయితే అది మొదలుకొని, ఎదురు తిరిగిన జబ్బు కొట్ట, పటేలుగారి శరీరస్థితిని క్షీణింపజేసి తుదకు వారిని స్వర్గస్థుల జేసినది. అవసానము వరకు సుభాసు చంద్రబోసుగారు తామే శక్తిహీనులై అనారోగ్యముతో బాధపడుచుండినను పటేలుగారి పక్కనే కనిపెట్టుకొని ఉపచారము చేసిరి. ఈ క్షీణదశలో కొనవరకును ప్రాణవాయు సహాయముతో అది కాపాడబడినది. వారు సుభాసు బోసుగారితోను, లోట్వాలాగారితోను, గోగిలాలుగారితోను, నాథలాల్ గాంధీతోను ఇంకను పలువురు మిత్రులతో సంభాషించిరి. మరణమునకు ముందు వారీ క్రింది సందేశము నిచ్చిరి:—

> "నా దేశీయులకును ప్రపంచమంతటను గల నా దేశమిత్రులకును నా యాశీర్వచనములను దెల్పవలసినది. నే మరణించుటకు పూర్వము ఇండియాకు త్వరగా స్వాతంత్ర్యము సిద్ధించునని ప్రార్థించుచున్నాను."

వియన్నా వైద్యులును, స్విట్జర్లాండు వైద్యులును వి. జె. పటేలుగారికి కడు శ్రద్ధతో సలహాలనిచ్చి సేవలజేసిరి. కాని ఆయువు లేదాయెను.

వి. జె. పటేలుగారు మరణమునకు ముందు కోరిన ప్రకారము సుభాసు చంద్రబోసుగారు పటేలుగారి శరీరమును చెడనీయకుండ భారతదేశమునకు అంత్యక్రియల నిర్వర్తనార్థమై పంపుటకు ఏర్పాటు చేయుచున్నారు. అంత్యక్రియలు ఇండియాలోనే జరుగగలవు.

పటేలుగారి మరణమునకు శోకించుచు యూరపు, అమెరికాలనుండి అనేకులు వ్రాసిన జాబులు పటేలుగారు చికిత్స పొందిన వైద్యాలయమునకు వచ్చుచున్నవి. భారతదేశమునకూడ జాతిమతభేదములేక అందరును పటేలుగారు పోయినందుకు శోకమగ్నులైయున్నారు.

గాంధిమహాత్ముని క్రిందియభిప్రాయమునొసగినాడు

విఠల్భాయి పటేలుగారి మరణమువలన సమస్తలె కష్టపడి పనిచేయు రాజకీయ నాయకులలో నొకరు పోయినట్లే. వారి ఆత్మత్యాగమున్ను వారు తలపెట్టిన పనియందు ఏకాగ్రమైన శ్రద్ధయు ప్రశంసనీయములు. పనిలో వారికొక్క మహోద్యమమైనది. బొంబాయి కార్పొరేషను అధ్యక్షుడుగానేమి వారు ఏరోజుపని ఆరోజు ముగించుచుండెడివారు, బాకీలనుపేర నిచ్చెడివారుగారు. అనివార్యతికార్యి చెప్పినమాట నిజము. ఈసమయమందు వారి మరణము ఇండియాకు నష్టముగా నష్టము. సుభాసు చంద్రబోసుగారు తన ఆరోగ్యమునకే చాలభంగము కలుగుచుండ విఠల్భాయిగారి పరిచర్యయందు చూపిన శ్రద్ధను కొనియాడక ప్రశంసను మరింపజాలను."

సరోజినీ నాయుడుగారు "వి. జె. పటేలుగారి మరణమువల్ల భారతమాతయొక్క మొదటి పుత్రులలో నొకరు పోయినట్లైనది" అని ప్రకటించిరి. అంతేకాదు దూరపత్రికకూడ పటేలుగారిని వీరుడని ప్రశంసించుచున్నది. ఆంగ్లో ఇండియను పత్రికయగు "మదరాసు మెయిలు" "వారి చావువలన ఇండియా పూర్వముకంటె దరిద్రమైనది. కార్యశూరులు అవసరమగు సమయములో అట్టివారిలో ఒకరు గతించినారు."

పటేలుగారి మరణవార్త తెలిసినంతనే ౨౩వ తేదినాడు బొంబాయిలోను మద్రాసులోను వ్యాపారము చేయువారు అంగళ్లను మూసిరి. పాఠశాలలకును కళాశాలలకును సెలవు ఇచ్చిరి. హర్తాళ్ములు జరుపబడెను. క్రొత్తఢిల్లీలో పటేలుగారు ప్రత్యేకముగ చేసిన అసెంబ్లీ శాఖయు మూయబడెను. రిజర్వుబ్యాంకు విషయమై చర్చచేయుచున్న జాయింటు కమిటీవారు ఇంకొంతసేపు పని చేసిరి. సాయంకాలము అంతట సభలు జరిగెను. ఆ సభలలో పటేలుగారి మరణమునకై సంతాపమును దెల్పు తీర్మానములు చేయబడెను.

జీవిత సంగ్రహము

విఠల్భాయ్ జవర్భాయ్ పటేలుగారు గుజరాతు రాష్ట్రమందు ఖెయిరా జిల్లాలో కర్సదులో జన్మించిరి. వారు నడియాదు పట్లో చదువుపూర్తి చేసి గోధ్రాలో న్యాయవాదివృత్తి నవలంబించిరి. తర్వాత వారు ఇంగ్లండునకు (సీమకు) పోయి బారిష్టరై వారు తిరిగి వచ్చినపిమ్మట బొంబాయిలో స్థిరపడిరి. వారు న్యాయవాదవృత్తితో నెక్కుడు చేయదలచలేదు. రాజకీయములందు శ్రద్ధగొనుచుండిరి. బొంబాయి పట్టణ ప్రాంతీయసభలలో శ్రద్ధవహించి వారు. నవపరి మెప్పుగా వారిని అధ్యక్ష పదవి లభించెను.

పటేలుగారి స్వాతంత్ర్య దృష్టిమెట్టు మొదలైనది. బొంబాయి శాసనసభా సభ్యులు అప్పటి ప్రస్తుత బ్రిటిషిండియా రాష్ట్రీయ శాసనసభల స్వాతంత్ర్యము ఎప్పటివారికున్నంతమాత్రమైన లేదు. దేశము ఇటీవలలోగూడ పటేలుగారు తమపేరును ప్రసిద్ధికెక్కించిరి. శాసనసభా వైపుణ్యము వారికి కల్గియుండెను. ప్రారంభవిద్య విషయమై వారు చేసిన చట్టము బొంబాయి జనసామాన్యమునకు జ్ఞానాభివృద్ధి కుద్దేశముగా గల్గిన దూరదృష్టి చిహ్నమై యున్నది.

మాంటెగు చెమ్స్ఫర్డు సంస్కరణల అనుబంధముగ ఏర్పడిన సెంట్రలు శాసనసభ (ఇంపీరియల్ లెజిస్లేటివు కౌన్సిల్) సభ్యులుగా ఎన్నుకొనబడిన ప్రథమ ప్రయత్నము, అది రౌలట్ బిల్లుల సమయము. ఇండియా ప్రభుత్వమువారు తెచ్చిన రౌలట్ బిల్లు ప్రజలకు హానికరమైనదని పటేలుగారు వాదించిరి. [ప్రభుత్వమువారి బిల్లు చట్టమునకు శాసనము కానియవలెనని అప్పటికి పోరాడిరి. ఆప్పుడు రాజప్రతినిధిగా యుండిన లార్డు చెమ్స్ఫర్డుగారికి వారు చేసిన చట్టముకు వ్యతిరేకముగా వాదించి (ఆసమాధానము ఇప్పుడు వలెనే) అప్పుడు రాజప్రతినిధి శాసనసభాధ్యక్షుడు.]

అనంతరము పటేలుగారు రాజ్యాంగ సంస్కరణములు సహాయ నిరాకరణోద్యమము, కాంగ్రెసు విభేదము, స్వరాజ్యపార్టీ స్థాపన, సంఘటించినది మాంటెగు సంస్కరణముల ప్రకారము కౌన్సిలు అంగీకరించినవి. శాసనసభలో ఆందోళన జరుపవలెనని కొందరును ప్రభుత్వమునకు ఏమాత్రము తోడ్పడ కూడదని మతికొందరును అట్లు రెండు పక్షములేర్పడెను. పటేలుగారు మొదటి మతమునే నమ్మినను, దాసు మోతిలాలు నెహ్రూగార్లతో గాంధిమహాత్మునితో వారికి కొన్ని బేధములున్నను సహాయనిరాకరణోద్యమమునకు గట్టి బలము చేకూర్చిరి. శాసనసభలలో సంఘ సభ్యులలో నొకరై పటేలుగారు దేశమంతయు సంచారము చేసి శాసనసభలలో పనివలెనని బోధచేయు ఉద్యమమునకు ప్రతిభాల ప్రచారము చేసిరి.

దాని ఆశ్రయమున త్వరలో మోతిలాల్ నెహ్రూ, సి. ఆర్. దాసు గార్ల పక్షము ౧౯౨౩ లో జరిగిన ఢిల్లీ కాంగ్రెసు నిర్ణయానుసారము శాసనసభలలో చేయుటకు నిర్ణయమైన భారత శాసనసభలో వారు ప్రజలపక్షమును గాఢముగా ప్రజా సమ్మతమును చూరగొనుచు స్వరాజ్యపక్ష నాయకులు మోతిలాల్ నెహ్రూగారికి తోడై విజృంభించిరి.

౧౯౨౫ లో వారు శాసనసభాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. అట్టి ఎన్నికవల్ల అధ్యక్షులైనవారిలో పటేలుగారే మొదటివారు. అధ్యక్షపదవియే వారి జీవితమునందు గొప్ప దశ. వారు స్వరాజ్యపక్షమువారైనను విపక్షవాదులు గాను జాతీయవాదులుగాను శాసనసభ యొక్క గౌరవమును అధికారప్రయుక్తుల వారినుండి కాపాడుచు మహోన్నత స్థాయికి గొనిపోవ నిర్వహించిరి. వారు విరోధులు గూడ వారి నిష్పక్షపాతత్వమును అంగీకరించక తప్పలేదు. అధ్యక్షులైన వారు ఎన్ని నిబంధనలు భారత శాసనసభకు అపూర్వమైన గౌరవమును సంపాదించిపెట్టినవి. శాసనసభకు తమకు ప్రభుత్వము రాజప్రతినిధితో వాదించి శాసనసభా స్వాతంత్ర్యమును కాపాడుటగా రక్షించిరి.

ఒకపుడు నాలో గాంధీ మహాత్ముడు శాసనోల్లంఘనోద్యమమును ప్రారంభించిన తరువాత అసెంబ్లీలో ... ఆటంకపరిచి స్వాతంత్ర్యమునకై జరిగిన చర్చలలో మహనీయ పండితుడని పటేలుగారు ఆనాటి శాసనసభకు రాజీనామా యిచ్చి అనితర సామాన్యమైన దృష్టి యిచ్చి గాంధీగారి ఉద్యమములో చేరి కారాగారము ప్రాప్తించినది. అయితే వారి ఆరోగ్యము కారాగారమునందే చెడిపోయి ... యూరపునకు పోయి అచటనే జరుగుచున్న ...

బల్ల సభనుబోయి 'కరిగి వచ్చినప్పటికి ఒకించుకైన భిన్నము చే యబడి కొందరు దేశనాయకులు జైలులో ప్రవేశించుట మొ జరిగిన విషయములు. ఆదెబ్బలో ప్రవేశించుకొను అవసరము ఏర్పడిన జైలు అవాంతరములు ఏ అనారోగ్యము చేసెగా ప్రజల ఒత్తిడిపై విముక్తుల చేయబడి ఏమీయుగాను ఇంగ్లండుకు వెడలి అయినను అచోట కొంతకాలము ఉండి ఇంగ్లండునుండి అయినను అమెరికాలో కొంతకాలము ఇండియాను ప్రస్తుతము గా ఉన్న ప్రచారము చేసెను. మిక్కిలి శాంతముగాను ఆరోగ్యము ప్రాప్తిగా ఉన్నవారమనుకొనెను. అమెరికా అంతయు సంచరించి మహా విద్యావేత్తగా ప్రచారముచేసి ఇండియా స్వాతంత్ర్యమునకు గలదియని బోధించిరి. అమెరికా రాష్ట్రములను వారు పాయిరపోట్లలో నెల్ల ఆత్మీయ సత్కారము పొందిరి.

ఈ ప్రచారానంతరము మరల ఇంగ్లండునకు వచ్చిరి. ఐర్లండులో డివెలరాగారితో సంభాషించిరి. కాని మరల జబ్బు ఎక్కువయ్యెగా యున్నందున వెళ్ళిరి. ఆస్ట్రేలియా డాక్టరు సలహాను వారిని స్విట్జర్లాండునకు పంపిరి. అచ్చట వారి స్వీయ ఆరోగ్యమునకు వెన్నంటి డాక్టరుగారు సరిగా లేని స్వారోగ్యమువలన దిగులుపడుచుండిరి.

యస్. నానాలాల్ అండుకోవారి బహుమతులు

హైదరాబాదు (దక్కను)లో పత్తర్ గట్టియందు యస్. నానాలాల్ అండ్‌కోవారు "అహమదాబాదు కాలికో జూబిలి అండ్ అసర్వా మిల్లు"ల వస్త్రములు అమ్ముటకు గుత్త తీసికొన్న ఏజంట్లు. ఈ అసర్వా మిల్లులలో భారతీయుల పెట్టుబడితో, భారతీయుల పరిశ్రమతో, భారతీయుల నిర్వాహణతో వివిధములైన గుడ్డలు తయారుచేయబడుచున్నవి. ఈ సరకులను హైదరాబాదులోని జనులందరికి తెలియజేయుటకుగాను నానాలాల్ అండుకోవారు దీపావళి సమయములో తమ షాపునకు వచ్చువారికి ఏమకోయుము తైల విస్తృతముగా బహుమతులుగా ఇచ్చుచున్నారు. ఆ బహుమతులలో అసర్వా మిల్లులలో తయారైన చేతిరుమాలులు చాల అందముగా నున్నవి. ఇంతేగాక అందమైన మనీపర్సు, గోలుసంచి మున్నగునవి కొనుటకు అందేమి ౧౯౩౦ వ సంవత్సరపు డయరీ, జేబులో పెట్టుకొనుటకు వీలగు ఈ కేలండరు ఇవ్వబడియుండును. అద్దము కాగితము పుస్తకము - ఇవి కూడ బహుమతులుగా ఇయ్యబడుచున్నవి. మనిషి వ్యక్తులపైనను డమునకైననను మిల్లులపైని మనోహరముగా గిల్టు అక్షరములలో వేయబడియున్నది.

శ్రేష్ఠమైన జంపఖానాలు

వివిధ రంగులలో గట్టితనమును అందమును గల అనేక రకముల జంపఖానాలు అలంపూరు (జిల్లా రాయచూరు) లో తయారు చేయబడుచున్నవి. మీకు కావలసినవి మా వద్ద గలవు. ప్రయాణమునకును ప్రయోజనముగా నుండును. మీకు ఆవశ్యకముండినచో దయచేసి ఇక్కడి దుకాణమునుండి తెప్పించుకొనుడు. ధరలు చాలా చౌకయైనవి. సరకులకు ముందే కమీషను ఇవ్వబడును.

వివరములకు ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు —

హాశమ్ బ్రదర్స్
జంపఖానాల దుకాణము
అలంపూరు జిల్లా రాయచూరు
నక్కుడు అతగారు

దేవీనవరాత్ర పంచరత్నములు

శ్రీ జగదంబాయైనమః

అయ్యా. దుబ్బాక సమస్థానసమీపమునందుండెడి పల్లె లచ్చపేటలో దేవీ నవరాత్ర మహోత్సవము జరుగబడినది. ఆ నవరాత్ర మహోత్సవమునుగురించి పంచరత్న పద్యములు ఈక్రిందివి

సీ. లచ్చపేట యనేటి రమ్యపురంబున
మాహేశ్వరులు భక్తి మహిమచేత
నవరాత్ర యుత్సవము నానందముగజరుప
శాస్త్రవేత్తలు చాల చర్చజేయ
వైదికులును బహు వాక్సౌష్ఠవముచేత
వేదమంత్రంబుల విశదపరచ
గ్రామఫోనుపాట గంధర్వులోయన
వీనుల కింపుడు విందుగాగ
గీ. ఇట్టి యుత్సవమెప్పుడు ఇంపుగాను
గలుగజేయుమి జగదంబ ఘనతనొప్ప
ఆయురారోగ్య పుత్ర అర్థాదులెన్న
నొసగు కరుణచే లోకము నుద్ధరింప

సీ. ఇట్టి సత్కార్యమ్ము నీశ్వరు మహిమచే
నిర్వహింపదలచి నీతితోడ
దుబ్బాకరాజా సమస్థాన దొరలు తమ
బహుధ్యగారు శ్రీమంతు భక్తితోడ
పంచాబ్దములనుండి పరిపాటి దప్పక
జరుగు నవరాత్రులకు జంకులేక
పర్వాచలముజేసె వసుధలో జొగడగ
వార్తకెక్కిరిబహు వాంఛదీర
గీ. సుగుణబుద్ధియు జ్ఞానవి సుస్థిరంబు
అఖిల సామ్రాజ్య వైభవం బందముగను
గలుగుచుండును ఈశ్వరి కరుణచేత
ఉత్సవముజరుగు నిత్యోత్సవమ్ముగాగ.

సీ. నవరాత్రములయందు నానంద మొందగ
నమకచమకస్వస్తి నాదములను
దేవిభాగవతాది దివ్యపురాణముల్
శివపురాణము కుశలముతోజెప్ప
మంగళహారతి మంత్రపుష్పంబును
సంగీతశాస్త్ర చర్చలునుగాగ
కవనయుపన్యాస కమవేడ్కతోజేయ
హరికథాశ్రవణము లాచరింప
గీ. సామవేద యజుర్వేద స్వస్తి జరుగ
గణితశాస్త్రము ఋగ్వేద గానములును
అర్థవేదాన్త శబ్దశాస్త్రార్థములును
చూర్ణికలచేత కార్యము సుఖము జరిగె

సీ. అన్నదానముకన్న యతిశయంబునులేదు
మన్ననకన్నను మంచిలేదు
అట్టిదానము మహా యానందమునుగాగ
జరిగె వైభవముతో జనులుమెచ్చ
విప్రులు మొదలుగా వివిధవర్ణములను
తృప్తిగాజేసి తూర్ణముగను
శివభక్తకోటిని చింతయుమాన్పియు
మన్నించి శోభను మరవిగొనుచు
గీ. ఇట్టి నవరాత్ర యుత్సవము ఈశుడెపుడు
విఘ్నము లేక జరుగగా విస్తరిల్ల
జేయుగాతను మీపుణ్య చయమువలన
లచ్చపేట మహేశ్వరా రాధ్యులార.

సీ. మాహేశ్వరులుకడు మాన్యతచేతను
జగదంబ యుత్సవము జయమొనర్చ
వారిశిష్యులు వైశ్యవర్గము సుమతిచే
సాహాయము జేసియు సంతసింప
బలిమితో నన్న దానము బాధ లేకయు
జనుల నత్యంత తృప్తిగ నొనర్చ
అత్యద్భుతోద్భవుండైన అనరహరి
శాస్త్రి పురాణము చవితోజెప్ప
గీ. జరిగెకార్యము జనులెల్ల సరవసగను
శుక్లపక్షేందురీతిగ శోభగల్గి
వృద్ధిజెందును ఈశ్వరు బుద్ధిచేత
మనవిజేసెద వయ్య ఓమాన్యులార.
తే గీ. పంచరత్నము లనియెడు పద్యమాల
అర్పణము జేసితిని దేవి కొప్పుతోడ
తప్పులున్నను యొప్పుగా దలచిమీరు
వేడ్కజేయుము సయ్య విద్వాంసులార.

శ. అదినరహరిశాస్త్రి సి|| కూడలి

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి మీ వ్యవహారములందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియా యందును విశేషముగా ప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు. అని వ్రాయుడు.

కౌలు, ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునట్లు మంచి షరతులు చేర్చి, అందమగు కాగిదముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము.

ప్రామిసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తుఫారములు, టికటు బుక్కులు, ఆహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండముద్రాక్షరశాల
త్రూపుబజారు, హైదరాబాదు

REG. No N 45

Reg. No M. 2195



Printed and published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.